ప్రజాశక్తి

శుక్రవారం 12 జులై 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

కౌన్సిల్ భేటీపై ప్రతిష్టంభన

గుంటూరు మేయర్ ప్రతిపాదనకు స్పందించని అధికారులు - టిడిపి నేతల ఒత్తిడితో మౌనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



గుంటూరు నగరపాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశం ఈనెల 20వ తేదీన నిర్వహించాలన్న మేయర్ కావటి మనోహన్ నాయుడు ప్రతిపాదనకు అధికారులు సానుకూలంగా స్పందించలేదు. సమావేశం నిర్వహణపై 10 రోజుల ముందు సభ్యులకు నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది. గురువారం సాయంత్రం వరకు సమావేశం నిర్వహణకు నగరపాలక సంస్థ అధికారులు ఆమోదం తెలపకపోవడంతో నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం కాలేదు. దీంతో 20వ తేదీన సమావేశం జరిగే అవకాశం లేదని అధికారవర్గాల ద్వారా తెలిసింది.

రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అధికార టిడిపి నాయకులు ఒత్తిడి మేరకు ఇప్పట్లో సమావేశం నిర్వహించరాదని అధికారులు నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ఎన్నికలకు ముందు మార్చి 11న కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేవలం బడ్జెట్ ప్రతిపాదనలు మాత్రమే ఆమోదించారు. తర్వాత ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కౌన్సిల్ సాధారణ సమావేశం ఇప్పటివరకు జరగలేదు. ఎన్నికల కోడ్ జూన్ ఆరో తేదీన ముగిసినప్పటికీ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటివరకు సమావేశం నిర్వహణకు మేయర్ కూడా తటపటాయిస్తూ వచ్చారు.

ఎన్నికల ముందు పలువురు వైసిపి కార్పొరేటర్లు టిడిపిలో చేరడంతో కౌన్సిల్లో రాజకీయ బలాబలాలు కొంతమేరకు మారాయి. అయితే కౌన్సిల్లో ఇప్పటికీ వైసిపికి మెజారిటీ ఉంది. మొత్తం 57 మంది కార్పొరేటర్‌లు ఉండగా టిడిపి నుంచి 8 మంది, వైసిపి నుంచి 46, జనసేన నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒక డివిజన్‌లో ఖాళీ ఉంది. ఎన్నికల ముందు డిప్యూటీ మేయర్ సజీలాతో పాటు ఏడుగురు వైసిపి కార్పొరేటర్‌లు టిడిపిలో చేరారు. టిడిపి కార్యాలయంపై దాడి ఘటనలో కొంత మంది వైసిపి కార్పొరేటర్‌లు నిందితులుగా ఉన్నారు. వీరిలో ఎ. వెంకటరెడ్డి ఇప్పటికే అరెస్టయి జైలులో ఉన్నారు. మరో నలుగురు పరారీలో ఉన్నారు. మరో 10 మంది టిడిపి వైపు చూస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కౌన్సిల్ సమావేశం కొంతకాలం పాటు నిర్వహించకూడదని టిడిపికి చెందిన ప్రజాప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తెచ్చినట్టు తెలిసింది.

నిబంధనల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ నెల 20వ తేదీన సమావేశం నిర్వహణకు 15 రోజుల క్రితం మేయర్ మనోహర్ నాయుడు అధికారులకు ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనలపై కమిషనర్ చేకూరి కీర్తి, కౌన్సిల్ కార్యదర్శి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టారు. దీంతో ఈ నెల 20వ తేదీన సమావేశం నిర్వహణకి అవకాశం లేకుండా పోయింది. ఈనెల 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో ఇప్పట్లో కౌన్సిల్ సమావేశం నిర్వహణకు టిడిపి ప్రజా ప్రతినిధులు ఆసక్తి చూపడం లేదని తెలిసింది. దీంతో అధికారులు మేయర్ ప్రతిపాదనను పక్కన పెట్టారు.

సాధారణ సమావేశం ఆరు నెలల్లోగా నిర్వహించకపోతే కౌన్సిల్ కొనసాగింపుపై సంక్షోభం ఏర్పడుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. వైసిపికి చెందిన మేయర్‌ను ఆ పార్టీకి చెందిన ఇతర కార్పొరేటర్లను ఇబ్బంది పెట్టే దిశగా టిడిపి ఇప్పటికే పావులు కలుపుతోంది. నిబంధనల ప్రకారం మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి మరో 8 నెలల గడువుంది. ఈలోగా మేయర్‌తో పాటు వైసిపిని ఇబ్బంది పెట్టడం కోసం టిడిపి వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది.



మంత్రి నారాయణకు వినతిపత్రం ఇచ్చి సమస్యలు వివరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆరునెల్లుగా మెస్ ఛార్జీలు లేవు

- ట్యూటర్లు లేక బయట ట్యూషన్లకు పదో తరగతి విద్యార్థులు
- హాస్టల్ విద్యార్థుల సమస్యలపై మంత్రి నారాయణకు ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు విన్నవించారు. పిడుగురాళ్లకు గురువారం వచ్చిన మంత్రిని నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సాయి కుమార్, పిడుగురాళ్ల మండల అధ్యక్షులు రోహిత్ సమస్యలను వివరించారు. హాస్టళ్లకు ఆరు నెలలుగా మెస్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, అప్పులు చేసి పిల్లలకు అన్నం పెడుతున్నారని చెప్పారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా 5 నెలల నుండి పెండింగ్లో ఉన్నాయన్నారు. ట్యూటర్లు లేని కారణంగా 10వ తరగతి విద్యార్థులు సైతం రాత్రి వేళల్లో హాస్టల్ బయటికి ట్యూషన్ కు వెళ్లాల్సి వస్తోందని, హాస్టల్లో శాశ్వత ట్యూటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో నిర్ణయించిన మెనూకు రేట్లను సక్రమంగా నిర్ణయించని కారణంగా మెనూ అమలులో సమస్యలు వస్తున్నాయని, మెనూ అమలకు నిర్ణయించిన మెనూ చార్జీలకు వ్యత్యాసం ఉందని వివరించారు. హాస్టళ్లకు సరిపడా వర్కర్లు లేక ఇబ్బంది పడుతున్నారని ప్రతి హాస్టల్‌కు ముగ్గురు వర్కర్లను నియమించాలని కోరారు. జీవో 77ను రద్దు చేసి పీజీ చదువుకునే విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన ఇవ్వాలని కోరారు. మంత్రి స్పందిస్తూ ఈ సమస్యలన్నింటినీ పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితోపాటు సిఎం దృష్టికి వీటిని తీసుకెళ్తామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆనంద్, నరేంద్ర, రామకృష్ణ, చారి, అజయ్, నవీన్ ఉన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఎంఇఒకు షోకాజ్ నోటీసు, ఇన్‌ఛార్జి హెచ్‌ఎంకు ఛార్జిమెమో జారీకి ఆదేశాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. నరసరావుపేట మండలం కేసానుపల్లి మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడంతోపాటు తిని రుచి చూశారు. పాఠశాల ప్రాంగణంలో వాటర్‌ప్లాంట్ మరమ్మతుల గురై సాధారణ బోరు నీరు తాగడాన్ని గమనించి వాటర్‌ప్లాంట్ తక్షణ మరమ్మతులకు ఆదేశించారు. ఈలోగా పిల్లలకు మినరల్ వాటర్ అందించాలన్నారు. ఎంఇఒ నాగేశ్వరరావు పనితీరుపై అసహనం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసు జారీకి ఆదేశించారు. పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం వై.శాంతకుమారికి ఛార్జీ మెమో అందజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి పరిస్థితులు మరే పాఠశాలలలో పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ పి.సరోజ, డిప్యూటీ డిఇఒ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ప్రణాళిక లేదు.. నీరు దిగువకు చేరదు..

కాల్వల పూడిక తీతా లేదు... వ్యర్థాల తొలగింపూ లేదు..



హాఫ్‌పేట కాలువలో తొలగించని గుర్రపు డెక్క, కూచిపూడి లాకుల వద్ద కాలువలో ప్రవాహానికి అడ్డుగా పడి ఉన్న చెట్లు

ప్రజాశక్తి-తెనాలి

ఖరీఫ్‌లో సాగునీటి విడుదలకు అధికారులు ఓ ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తున్నారు. సకాలంలో కాలువల పూడిక తీసిన దాఖలాల్లేవు. ఎక్కడి గుర్రపు డెక్క అక్కడే. గతేడాది తొలగించిన చెట్ల కొమ్మలు ఇంకా కాలువల్లోనే ఉన్నాయి. పారుదలకు విఘాతం కలిగి గట్లు తెగిపోయి రైతులు నష్టపోతున్నా పట్టించుకునే తీరిక లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. లాకుల నిర్వహణ, లస్కర్ల వ్యవస్థలో అవినీతి జాడ్యం చెప్పనలవి కాదు. మొత్తంగా రైతులకు పుష్కలంగా నష్టం కలిగించే అధికారుల తీరుకు చెందిన వివరాలిలా ఉన్నాయి.

ధాన్యాగారంగా విలసిల్లుతున్న కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో దాదాపు ఐదు లక్షల ఎకరాలకు పైగా ఖరీఫ్‌లో దాన్యం సాగు చేస్తారు. అయితే సకాలంలో వర్షాలు, సాగునీటి విడుదల జరిగి, ప్రకృతి సహకరిస్తే రైతులకు మేలే. కాని గతేడాది జూన్ పదిలోగా కాలువలకు నీటి విడుదల జరిగితే, ఈ ఏడాది జూలై పదిన నీటిని విడుదల చేశారు. అంటే ఖరీఫ్ సాగుకు నీటి విడుదలలో సరిగ్గా నెలరోజులు ఆలస్యం, పైగా నీటి విడుదల కూడా అరకొరగానే. ఇదిలా ఉంటే ఖరీఫ్‌లో సాగునీటి విడుదలకు అధికారులు ▶ 2లో



మాట్లాడుతున్న డిసిహెచ్

నిర్లక్ష్యంగా ఉంటే షోకాజులిస్తాం

ఎమ్మెల్యే ఫిర్యాదులో ఆస్పత్రిలో తనిఖీ చేసిన డిసిహెచ్

అందరూ సమావేశంలో ఉండడంతో రోగులకు తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సి)ని ఎమ్మెల్యే బి.రామాంజనేయులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం తెలిసిందే. విధుల్లో ఉండాల్సిన ఉద్యోగులు కంటే తక్కువగా ఉన్నారని డిసిహెచ్‌కు ఆయన ఫిర్యాదు చేయడంతోపాటు ▶ 2లో



వైద్యం కోసం నిరీక్షణ

ట్రిపుల్ ఐటీకి బొగ్గరం విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ఈపూరు




పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన బొగ్గరం జెడ్‌పి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించినట్లు హెచ్‌ఎం సిహెచ్ వీరప్పయ్య గురువారం తెలిపారు. 579 మార్కులతో జి.శ్రీనివాస్ నూజివీడు ట్రిపుల్ ఐటీ, 564 మార్కులతో సౌమ్య ఒంగోలు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారన్నారు. వీనిపి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మానిటరింగ్ కమిటీ, గ్రామస్తులు అభినందించారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి నీలం అజయ్ కుమార్ నూజివీడు క్యాంపస్‌లో ట్రిపుల్ ఐటీ సీటు సాధించినట్లు ఇన్‌ఛార్జి హెచ్‌ఎం యు.లక్ష్మి తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం పదవ తరగతిలో 571 మార్కులు సాధించిన నీలం అజయ్ కుమార్‌కు సీటు వచ్చినట్లు పేర్కొన్నారు.

శ్రీ దత్త హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట మండలం పమిడిపాడు ఉర్దూ పాఠశాలలో శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 150 మందికి ఆరోగ్య పరీక్షలతోపాటు మందులు అందించారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ గుండె వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులను, కూలీలను దృష్టిలో పెట్టుకుని వారి సమయానుకూలంగా సాయంత్రం వేళ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ హాస్పిటల్ నందు గుండె, కిడ్నీ, మెదడు, వెన్నెముక, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధులు, బిపి, షుగర్, స్త్రీ, ప్రసూతి వ్యాధులకు, అన్ని రకాల ఎమర్జెన్సీలకు అనుభవజ్ఞులైన వైద్యుల సమక్షంలో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చల్లా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం వలన సీజనల్ వ్యాధులు ప్రభవించే అవకాశం ఉందని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఏదైనా అనారోగ్యం పాలైతే వెంటనే వైద్య నిపుణులు సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. శిబిరంలో ప్రముఖ ప్రసూతి మరియు స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ శాంతిశ్రీ, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసింసైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఫరూక్, శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోటప్పకొండపై సందర్శకులకు సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



కోటప్పకొండ సందర్శనకు వచ్చేవారికి మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సూచించారు. అటవీ, పంచాయతీరాజ్, విద్యుత్, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి కోటప్పకొండను గురువారం పరిశీలించారు. ఈ నెల 17న జరగబోయే కోటప్పకొండ గిరి ప్రదక్షిణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఘాట్ రోడ్డులో ఏర్పాట్లను పరిశీలించి ఏర్పాట్ల గురించి అధికారులతో సమీక్షించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కోటప్పకొండ గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు చేయాలన్నారు.

ప్రభుత్వాసుపత్రులకు వైద్యం కోసం వచ్చేది పేదలేనని, వారికి మెరుగైన వైద్యం అందించే విషయంలో అధికారులు, డాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే ఊరుకోనని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. కోటప్పకొండలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను తనఖీ చేశారు. ప్రజలకు మెరుగైన విద్య, నాణ్యమైన వైద్యం అందించే విషయంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ కఠినంగా ఉంటుందనే విషయాన్ని అంతా గుర్తుంచుకోవాలని అన్నారు.

జల జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన

ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మండలం యలమంద గ్రామంలో రూ.39.80 లక్షలు, కోటప్పకొండలో రూ.3.93 కోట్ల జల్‌జీవన్ నిధులతో చేపట్టనున్న లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కోటప్పకొండ జలజీవన్ మిషన్ ద్వారా యక్కలవారిపాలెం, కొండకావూరు, కట్టుబడివారిపాలెం, మోపిదేవివారిపాలెం గ్రామాల్లోని ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బి.విశ్వేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కె.రమేష్‌బాబు, ఆంజనేయులు, నాగేశ్వరరావు, రాష్ట్ర గోల్డ్ బులియన్ మార్చట్ అధ్యక్షులు కపిలవాయ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రణాళిక లేదు.. నీరు దిగువకు చేరదు..

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్, మే నెలల్లో కాలువల్లో తూటికాడ, గుర్రపుడెక్క, ఇంకా ఇతర వ్యర్థాలను తొలగించాలి. అందుకు భిన్నంగా ఇరిగేషన్ అధికారులు వ్యవహరిస్తున్నారు. గుర్రపుడెక్క, తూటికాడ తొలగించిన దాఖలాల్లేవు. కాలువల్లో ఉన్న వ్యర్థాలను కూడా తొలగించలేదు. ముఖ్యంగా నిజాంపట్నం కాలువ, మధ్య కాలువ, తూర్పు కాలువల ద్వారా కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని దిగువ ప్రాంతాలకు సాగునీరు వెళుతుంది. దీనికి ప్రధానమైన మార్గాల్లో కూచిపూడి లాకులు కూడా ఒకటి. ఈ సెక్షన్‌లో సిబ్బంది కొరత తీవ్రం. లాకుల వద్ద కాలువల్లో గతేడాది తొలగించిన చెట్లు ఎండిపోయి కాలువల్లోనే ఉన్నాయి. వీటిని తొలగించటంలో అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గతేడాది నీటి ప్రవాహానికి ఇవి అడ్డంకిగా మారి కట్టలు తెగి నష్టపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని రైతులు వాపోతున్నారు. అయితే ఈ ఏడాది కూడా కాలువల్లో మేట వేసిన చెట్లకొమ్మలు, ఇతర వ్యర్థాలను తొలగించుండానే సాగునీరు విడుదల చేశారు. దీంతో నీటి పారుదల మృగ్యంగా మారిందని రైతులు అంటున్నారు. హాఫ్‌పేట కాలువలో కూడా గుర్రపుడెక్క మేట వేసి ఉంది. దానిని తొలగించలేదు. సాగునీటి విడుదలలో జాప్యం, పైగా నీటి పారుదలకు విఘాతం ఏర్పడితే సేద్యం ఎలా సాధ్యమని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారు.

లస్కర్ల వ్యవస్థలో లొసుగులెన్నో...

సాగునీటి కాలువల నిర్వహణలో లస్కర్ల పాత్ర కీలకం. లాకుల వద్ద అవసరమైనపుడు నీటిని విడుదల చేయటం, అవసరం లేకుంటే కట్టడి చేయటం వీరి విధి. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో లక్కర్లు ఉద్యోగ విరమణ అనంతరం ఆ ఖాళీల భర్తీ లేదు. దీంతో లస్కర్ల కొరత తీవ్రమైంది. కేవలం ఇద్దరు ముగ్గురు మాత్రమే లస్కర్లు ఉన్నట్లు తెలుస్తుంది. మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు లస్కర్ల అవసరాన్ని విస్మరించి, ఉన్న ఇద్దరు ముగ్గురిని కూడా ఓడీపై ఇష్టమైన చోటికి పంపించేశారు. లాకుల పర్యవేక్షణ బాధ్యత ఉన్న ఒకే ఒక్క సూపర్‌ఐజర్‌తో ఎలా సాధ్యమన్నది ప్రశ్నార్థకం. తాత్కాలిక పద్ధతిలో లస్కర్లను నియమించి సమస్యను అధిగమించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి లస్కర్ల తాత్కాలిక నియామకం, వారి జీతభత్యాల చెల్లింపు అధికారులకు భారమేమి కాదు. ఎందుకంటే రైతులు చెల్లించే నీటితీరువా నుంచి లస్కర్లకు అవసరమైన వేతనం చెల్లించవచ్చు. రైతు సమస్యలపై అధికారులు ఎందుకంత నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారన్నది ప్రశ్న. ఇప్పటికైనా సమస్యలను అధిగమించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నిర్లక్ష్యంగా ఉంటే షోకాజులిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మరికొన్ని లోపాలను డిసిహెచ్ దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఆస్పత్రిని డిసిహెచ్ సుబ్రహ్మణ్యంరాజు గురువారం సందర్శించి వైద్యులు, సిబ్బందితో సమావేశమయ్యారు. విధుల్లో అలసత్వం, రోగులతో దురుసుగా ప్రవర్తిస్తున్న వారికి షోకాజ్ నోటీసులు ఇస్తామని చెప్పారు. అర్ధరాత్రి ఏదైనా సివియర్ కేసు వస్తే అప్పుడు వైద్యులు ఉండడం లేదని తమ దృష్టికి వచ్చిందని, వైద్యుని నియామకానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోస్టర్ ప్రకారం ఏ రోజు ఏ అధికారులు విధుల్లో ఉంటున్నారో వారి ఫోన్ నంబర్లు, ఆస్పత్రిలో అందే వైద్యసదుపాయాల వివరాలు నోటీసు బోర్డులో ఏర్పాటు చేయాలని విలేకరుల ప్రస్తావించగా రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తామని బదులిచ్చారు. మెరుగైన వైద్యం కోసం ఇంకా సదుపాయాలేమైనా కావాల్సి వస్తే సిఎంతో మాట్లాడి నిధులు సమకూరుస్తామని ఎమ్మెల్యే చెప్పినట్లు డిసిహెచ్ తెలిపారు.

ఇదిలా ఉండగా తనిఖీల కోసం డిసిహెచ్ వచ్చిన సందర్భంలో వైద్యులు, సిబ్బంది మొత్తం ఆయన వద్దకు వెళ్లడంతో ఆస్పత్రికి వచ్చిన రోగులు రెండు గంటల పాటు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చిన పేషెంట్లు ఎక్కువ శాతం మహిళలు, గర్భిణులు కావడం, వారు కూర్చోవడానికి కుర్చీలు సైతం లేకపోవడం గమనార్హం.

అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, తెనాలి
ఓ.పి. 52/2024

బిట్వీన్ :
మందా (పట్టెం) నందిని ... పిటీషనర్
మరియు
మందా మహేష్‌కుమార్ తండ్రి : బైసన్న, ప్లాట్ నెం.1, ఫేజ్‌నెం.1, వనస్థలిపురం, హైదరాబాద్... రెస్పాండెంట్

పై నెంబరు డైవర్స్ పిటీషన్‌లో రెస్పాండెంట్, కోర్టువారు పంపిన నోటీసులను తీసుకొనక బుద్ధిపూర్వకంగా త్రిప్పి పంపుచున్నందున, కోర్టువారు రెస్పాండెంట్‌కు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున పై డైవర్స్ పిటీషన్‌లో రెస్పాండెంట్ ది. 1-8-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టు నందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షంగా పిటీషన్‌లో తీర్మానించ బడును.
వాయిదా : 1-8-2024

ఎస్.బి.శివ,
పిటీషనర్ తరపు అడ్వకేట్.

IN THE COURT OF ADDITIONAL DISTRICT JUDGE NO.IV AT PONNERI
I.A.NO: 3 OF 2022
IN
M.C.O.P.NO: 106-OF 2000

1. MARIAPPAN
2. SELVAM

...PETITIONERS/PETITIONERS

Vs.

1. SRI CH. SRINIVASA REDDY & 3 OTHERS

...RESPONDENTS/RESPONDENTS

TO:
R1). SRI CH. SRINIVASA REDDY, S/O. PUNNA REDDY, RAJAS GARDEN, GUNTUR, ANDHRA PRADESH.

NOTICE

Please take notice that the petitioner herein has filed an application in the above I.A against you. The case is stand posted on. 29-7-2024 for you appearance and objection if any. Therefore, you are hereby required to appear before the said court on that day at 10.30 AM. Either in person or through a pleader failing which the matter will be decided exparte.

Mr.R.SRIDAR,B.L.,
COUNSEL FOR THE PETITIONERS/ PETITIONERS

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, తెనాలి
ఓ.యస్. 155/2020 ఇ.పి. 55/2023

బిట్వీన్ :
విష్ణుమొలకల సాంబశివరావు .... డిక్రీహోల్డర్
మరియు
విష్ణుమొలకల లక్ష్మీపార్వతి మరియు ఇతరులు
.... జడ్జిమెంట్ డెటార్స్

ఈ దిగువ జడ్జిమెంట్ డెటార్స్ తాలూకు ఇ.పి. షెడ్యూలు ఆస్థిని ది. 25-7-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టునందు బహిరంగ వేలము వేయబడును. కావున పాటదారులు పాల్గొని వేలంలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.
షెడ్యూలు :- బాపట్ల (గుంటూరు) జిల్లా, కొల్లూరు సబ్ జిల్లా, కొల్లూరు మండల, పెరవలి గ్రామం, పెరవలి గ్రామపంచాయతీలోని డి. నెం. 335-3లోని య.1-18 శెంట్లలో య. 0-17 శెంట్లు మరియు డి.నెం. 335-4లోని య. 1-90 శెంట్లలో య. 0-75 శెంట్లు వెరశి య. 0-92 శెంట్ల మాగాణి భూమికి హద్దులు
తూర్పు : తాడికొండ భగవాన్‌దాస్ గారి భూమి
దక్షిణం : తాడికొండ జగదీష్‌బాబు గారి భూమి
పడమర:విష్ణుమొలకల లక్ష్మీపార్వతి, నాగమణిగార్ల భూమి
ఉత్తరం : విష్ణుమొలకల నాగేశ్వరరావు గారి భూమి
ఈ హద్దుల మధ్య య. 0-92 శెంట్లు అనగా 0.372 హెక్టార్ల మాగాణి భూమి యితర ఈజ్‌మెంట్ హక్కులతో సహా
వేలం తేది : 25-7-2024
అమీనా విలువ : రూ.18,50,000
డిహెచ్‌ఆర్ విలువ : రూ.2,00,000
ఫరదర్ హియరింగ్ : 1-8-2024

ఎస్.బి.శివ,
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్.

COURT NOTICE
IN THE COURT OF THE III ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS NO:1747/2022

Between:
Kalyanam Sree Harhara Murthy …Plaintiff
And
Guntupalli Subba Rao …. Defendant
To.
Guntupalli Subba Rao,S/o.Uma Maheswara Rao, R/o.Door No. 15-6-81,H.No:59-2- 232, Reddla Bazar,Near Zenda chettu,Old Guntur, Guntur City & Dist.,522001

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి వారి నుండి సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:18-07-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:18-07-2024

కళ్యాణం కృష్ణమూర్తి,
వాది తరపు న్యాయవాది,
సీతారామ్ నగర్ 5వలైను, గుంటూరు,
సెల్: 94402 60914

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION): GUNTUR
O.S. NO.680/2016

Between:
Rajavarapu Veera Swamy… Plaintiff
And
Rajavarapu Koteswara Rao and Others.
…Defendants
To,
D-4: Rajavarapu Venkata Krishna Kumari,W/o.Veeranjaneyulu,
D-5: Rajavarapu Gopi,S/o.Veeranjaneyulu,
D-6: Rajavarapu @ Kollipara Jagadeswari, ,W/o.Sai Chand,All are R/o.Door No.2-133,Krosuru (Vil & Md), Guntur Dist.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు సమన్లు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:19-07-2024కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:19-07-2024

శ్రీమతి యమ్.చారులత,
వాది తరపు న్యాయవాది,
7/1, అరండల్ పేట,గుంటూరు.

Court Notice
IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE(SENIOR DIVISION):: NARASARAOPET
I.P. No.4/2022

Between:
Kaniki Guru Prasad … Petitioner
And
Divyala Srinivasa Rao and Others.
…Respondents
To,
R-29: Kanisetty Srinivasa Rao, S/o.Not Known to the petitioner, R/o.Door No.2-284, Iskan temple, Backside of Anjaneya Swamy Temple, Narasaraopet,
R-30: Shaik Baji, S/o.Subrahamanyam, R/o.Door No.8-458, Teachers Colony, Opp.Sai Baba Temple, Sattenapalli Road, Narasaraopet.

పై నెంబరు ఐ.పి.లో 29 & 30వ రెస్పాండెంట్లు అయిన మీకు నోటీసులు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:25-07-2024కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణ లు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:25-07-2024

శ్రీమతి యమ్.చారులత,
పిటీషనర్లు/వాదులు తరపు న్యాయవాది,
7/1, అరండల్ పేట,గుంటూరు.

NOTICE
IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE :: GUNTUR
I.A. No.836/2022 in A.S No. 249 / 2019

Between :
Kadiri Bala Kullayi Reddy, S/o.Gangi Reddy, R/o. Pittala Anjaiah, Poosala Subbaiah Street, Old Guntur, Guntur District. ...Petitioner/Appellant
And
Ankireddy Rajya Lakshmi & Others
...Respondents/Defendants
To,
R-1: Ankireddy Rajya Lakshmi, W/o. Sivaiah, D/o.Veeraiah
R-2: Dalavayi Vijaya Lakshmi,W/o.Venkateswarlu, D/o.Veeraiah
R-3: Mekala Vijaya Lakshmi,D/o.Veeraiah, 1 to 3 are residing at D.No16-2-19 Chandra Nagar Colony, Muthukumallivari Street, Near Janda Chettu, Old Guntur, Guntur.
R-6: Mekala Prasanthi D/o.Koteswara Rao, R/o. D.No.16-2-19 Chandra Nagar Colony, Muthukumalli Vari Street, Near Janda Chettu,Old Guntur, Guntur.
R-7: Mekala Siva Kumari,W/o.Hari Babu, R/o. D.No. 16-2-19 Chandra Nagar Colony, Muthukumallivari Street, Near Janda Chettu,Old Guntur, Guntur.

పైనెంబరు అప్పీలు దావాలోని ఐ.ఏ.లో రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసులును ఈపేపరు ప్రకటనద్వారా తెలియజేయమని **ది.29-07-2024**కి వాయిదావేసినారు.కావున వాయిదారోజు **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టులో హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

చాగంటి రఘురామి రెడ్డి,
పిటీషనరు/ అప్పీలెంటు తరపు న్యాయవాది,7/4 అరండల్ పేట, గుంటూరు. సెల్ : 9848365050

టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు శివారులోని వెంగళాయపాలెంలో ఫేజ్ -2 క్రింద నిర్మించాల్సిన 1392 టిడ్కో గృహాలు, తెనాలి పూలే కాలనీలో నిర్మించాల్సిన 1008 టిడ్కో గృహాలను యుద్ధప్రాతిపాదికన పూర్తి చేసి లబ్దిదారులకు స్వాధీనపరచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. గురువారం కలక్టర్ ఛాంబర్‌లో జిల్లాలో టిడ్కో గృహ సముదాయాల ప్రగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టిడ్కో పర్యవేక్షక ఇంజనీర్ ఎం.సిహెచ్. కోటేశ్వరరావు మాట్లాడుతూ వెంగళాయపాలెం ఫేజ్ -1 లో నిర్మించిన 1088 గహాలను లబ్దిదారులకు స్వాధీనం రచడం జరిగిందని, ఫేజ్ -2లోని 1392 గహాలు ప్రోగ్రెస్‌లో వున్నాయన్నారు. తెనాలిలో ఫేజ్-1 లో నిర్మించిన 848 గృహాలను లబ్దిదారులకు స్వాధీనపరచడం జరిగిందని , ఫేజ్-2లో 1008 గృహాల నిర్మాణపనులు వివిధ కారణాలతో ఆగిపోయాయని త్వరలో పూర్తిచేసి లబ్దిదారులకు అందజేయటానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు అడవితక్కెళ్లపాడులో నిర్మించిన 4192 ఇళ్లను, మంగళగిరిలో 1728, తెనాలిలో 848 , పొన్నూరులో 2368 గృహాలను పూర్తిచేసి లబ్దిదారులకు అందించటం జరిగిందన్నారు. అలాగే సీఆర్డీఏ పరిధిలో నవులూరు, నిడమర్రు, పెనుమాక, అనంతవరం, దొండపాడు, తుళ్ళూరు, ఐనవోలు, మందడంలలో నిర్మించిన 5024 టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. వెంగళాయపాలెం ఫేజ్-2 లో ప్రోగ్రెస్‌లో వున్న 1392 గహాలు, తెనాలిలోని పూలే కాలనీలోని 1008 గహాల నిర్మాణపనులు పూర్తి చేయడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు స్వాధీనపరచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టిడ్కో అధికారులను ఆదేశించారు. సమావేశంలో టిడ్కో పర్యవేక్షణ ఇంజనీర్ ఎం.సిహెచ్. కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ప్రసాదరావు, డిఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మెండెం కోటేశ్వరరావు



ప్రజాశక్తి - తుళ్లూరు

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మెండెం కోటేశ్వరరావు నియ మించబడ్డారు. రాజధాని అమరావతి పరిధిలోని బోరుపాలెం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు పలు సామాజిక కార్యక్ర మాలలో చురుగ్గా పాల్గొంటూ అందరి మన్న నలు పొందారు. హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ అధ్యక్షులు, ఫౌండర్ డాక్టర్ మహబత్ రాయ్ కోటేశ్వర రావును నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులపై శ్వేతపత్రం ఇవ్వండి

దళిత, బహుజన, ప్రజా సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గత వైసిపి ప్రభుత్వ హయంలో ఎస్‌సి,ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని వీటిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేత పత్రం విడుదల చేయాలని దళిత, బహుజన, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం ఉదయం నగరంలోని స్థానిక అరండల్ పేటలో దళిత బహుజన, ప్రజా సంఘాలు విలేకరుల సమావేశంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ - జాషువా - పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి.విల్సన్ మాట్లాడుతూ దళిత గిరిజనుల సామూహిక అభివద్ధికి కేటాయించాల్సిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను భారీ ఎత్తున దారి మళ్ళించారని విమర్శించారు. మాజీ సిఎం జగన్ దళిత గిరిజనులను ఏ విధంగా మోసం చేశాడో శ్వేతపత్రంలో వివరించాలని డిమాండ్ చేశారు. నా ఎస్సీలు, నా బీసీలు అని పదే పదే పలవరించే జగన్ కపట ప్రేమకు ఇది నిదర్శనమన్నారు జగన్ హయాంలో దళిత, గిరిజనులకు సంబంధించిన భూమి కొనుగోలు పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్ తదితర 27 రకాల పథకాలను నిలుపుదల చేసి తన కులం వారికి దోచి పెట్టాడని దుయ్య బట్టారు. ఈ సమావేశంలో వి.సి. కె. పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ, సోషల్ యాక్టివిస్ట్ కనకవల్లి వినయ్ బాబు,బీసీ బహుజన మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్గం సాంబశివరావు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అతవాలె) రాష్ట్ర కార్యదర్శి,విప్పర్ల ముత్తయ్యలు పాల్గొన్నారు.

సామాన్యులకు అండగా 'ప్రజాదర్బార్'

ప్రజాశక్తి-తాడేపల్లి

సామాన్య ప్రజానీకం పడుతున్న కష్టాలు, వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఉండవల్లి నివాసంలో 16వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. పక్షవాతంతో బాధపడుతున్న తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని మంగళగిరికి చెందిన సీహెచ్.శంకర్రావు విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని మంగళగిరికి చెందిన ఉద్యోగులు కోరారు. రాజధాని అమరావతిలో అసైన్డ్ భూముల విక్రయంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని యర్రబాలెం, నవులూరు, నిడమర్రు, బేతపూడి, కురగల్లుకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో రేషన్ అక్రమాలకు పాల్పడుతున్న వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని పి.నాగసురేష్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీలకు సరఫరా చేసిన గుడ్లకు గతేడాది డిసెంబర్ నుంచి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని పంపిణీదారులు కోరారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రేషన్ కార్డుతో పాటు పెన్షన్, ఆరోగ్య శ్రీ సదుపాయాలు కల్పించాలని ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి నారా లోకేష్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



రిటైర్డ్ ఆర్‌టిసి ఉద్యోగుల వినతి

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డులు ఇచ్చి వృద్ధాప్య పింఛన్లు, ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలని ఎపిఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. అర్జీ పై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి న్యాయం చేస్తానని హమీనిచ్చినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్, ఉపాధ్యక్షులు కె.కోటేశ్వరరావు, బిడిఆర్ రెడ్డి, గుంటూరు 1, 2 డిపోల నాయకులు రామచంద్రరావు, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్


పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస అవగాహన కార్యక్రమం గురువారం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వ్యక్తిత్వ వికాస నిపుణులు, పర్యావరణ వేత్త డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి, క్రమశిక్షణ తో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విన్నప్పుడే విజయాలను సాధిస్తారని అన్నారు. అదే విధంగా క్రమశిక్షణతో కూడిన విద్య ను అభ్యసించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు సమయపాలన ముఖ్యమని ఆయన సూచించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు సెల్ఫోన్ లకు, టీవీలకు సమయాన్ని హెచ్చించడం వలన తమ లక్ష్యాలను వృధా చేసుకుంటున్నారని ఆయన అన్నారు. అనంతరం వ్యక్తిత్వ వికాస నిపుణులు రాజేంద్రప్రసాద్ రచించిన పర్యావరణాన్ని కాపాడుకుందాం ప్రకతిని రక్షిద్దాం అనే పుస్తకాన్ని విద్యార్థులకు ఉచితంగా ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, పి బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత సుఖవాసిపై చర్యలు తీసుకోండి

మంత్రి లోకేష్‌కు బాబూరావు దంపతుల వినతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అమెరికాలో తన కుమారుడి మృతికి కారకులైన సుఖవాసి శ్రీనివాసరావుతో పాటు అతని కుటుంబ సభ్యుల పై చర్య తీసుకుని తనకు న్యాయం చేయాల్సిందిగా గుంటూరుకు చెందిన గంగూరి బాబురావు గురువారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందచేశారు. తన కుమారుడి మృతి పై విచారణ జరిపి భాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తమ కుమారుడి అనుమానస్పద మతి పై సిఐడి కేసు నమోదు చేసిందని తెలిపారు. తన కుమారుడు గంగూరి శ్రీనాథ్ అమెరికాలో సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేసేవాడని, తన కుమారుడికి గుంటూరు నగర వాసి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనివాహక కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు కుమార్తె సాయి చరణిని ఇచ్చి 2016లో వివాహం చేసామని తెలిపారు. ఆ తరువాత సంవత్సరం డిపెండెంట్ వీసాపై సాయి చరణీ అమెరికా వెళ్లిందన్నారు. కొద్దిరోజులు బాగనే ఉన్నారని ఆ తరువాత ఆమె తమ కుమారుడిని వేధింపులకు గురిచేసిందని తెలిపారు. కోడలు తల్లిదండ్రులు కూడా సర్ధిచెబుతామని పట్టించుకోలేదన్నారు. ఈక్రమంలో 2022 అక్టోబర్ ,15 , 16 తేదీల్లో అమెరికా లోని అట్లాంటాలో నా కొడుకు, కోడలు ట్రెక్కింగ్ కు వెళ్లారు. 16వ తేదీన నా కోడలు గుంటూరులో ఉన్న నాకు ఫోన్ చేసి మీ అబ్బాయి చనిపోయాడు అని చెప్పింది. కొడుకు చనిపోయాడని తెలిసిన బాధలో నేను, నా భార్య మా అబ్బాయి మతదేహాన్ని గుంటూరు తీసుకురమ్మని కోరాము. నా కోడలు అంగీకరించకుండా మీరే ఇక్కడకు రండి అని చెప్పింది. దీంతో నా వియ్యంకుడుని తీసుకుని అమెరికా వెళ్ళాము. అక్కడకు వెళ్లిన తరువాత మా అబ్బాయి ఇంటిలోపలికి మమ్మల్ని అనుమతించలేదు. మా అబ్బాయి అంత్యక్రియలు, కర్మకాండలు అన్నీ మేము వేరే దగ్గర ఉండి నిర్వహించాము. ఈ కార్యక్రమాలు అన్నీ పూర్తి ఐన తరువాత నా కుమారుడి ఇంటికి వెళ్లగా అప్పటికే నా కోడలు ఆ ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిందన్నారు.తమ కుమార్డు మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని విచారించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్‌ను వారు కోరారు.



గడ్డి మందు తాగి యువకుడు మృతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గడ్డి మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన ప్రత్తిపాడు మండలం, చినకొండ్రుపాడులో గురువారం చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ బ్రహ్మానాయుడు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పల్లపు శ్రీనివాసరావు (38) తాపీ పని చేసుకొని జీవించేవాడు. దాదాపు 16 సంవత్సరాల క్రితం వట్టిచెరుకూరు మండలం, యామర్రు గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మి తో వివాహం జరుగగా, వారికి ఇద్దరు మగపిల్లలు సంతానం మృతుడు మద్యానికి బానిస అయి కుటుంబ సభ్యులు ఇంటిని పట్టించుకోలేదని అన్నందుకు 10వ తేదీన గడ్డిమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కాటూరి వైద్యశాలలో చేర్పించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం శ్రీనివాసరావు మృతి చెందాడు.మృతుని భార్య శ్రీలక్ష్మి పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

బస్సు నుండి కిందపడి యువకుడు మృతి



ప్రజాశక్తి - తెనాలి

ప్రమాదవశాత్తు బస్సు నుండి కిందపడి యువకుడు మృతి చెందిన ఘటనపై పట్టణ టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం ఆర్టీసీ బస్టాండ్‌లో తెనాలి నుంచి భట్టిప్రోలు మీదుగా రేపల్లె వెళ్లే బస్సు ప్లాట్ ఫారంకు చేరుకుంది. ఎక్కే ప్రయత్నంలో తోపులాట జరిగింది. ఈ క్రమంలో గుర్తు తెలియని యువకుడు తోపులాట కారణంగా కిందపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. తోటి ప్రయాణికులు గమనించి 108కు సమాచారం ఇవ్వగా, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువకుడిని గుర్తించిన వారు పట్టణ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాల్సిందిగా కోరారు.

పురుగుమందు తాగి ఆత్మహత్య

ప్రజాశక్తి-పిడుగురాళ్ల :అప్పు తీర్చలేనేమోనని మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పిడుగురాళ్ల పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని లెనిన్ నగర్‌కు చెందిన షేక్ ముజావర్ చిన్న మస్తాన్(58) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత ఆరు సంవత్సరాల క్రితం రియల్ ఎస్టేట్ వ్యాపార నిమిత్తం కొంత మంది వ్యక్తుల వద్ద నుంచి అప్పుగా రూ. 50 లక్షలు తీసుకుని ఒక వ్యక్తికి ఇచ్చాడని మస్తాన్ దగ్గర నుండి డబ్బు తీసుకున్న వ్యక్తి మరణిం చటంతో వ్యాపారం నిమిత్తం తీసుకున్న అప్పు తీర్చాలని గొడవ చేయడంతో తనకు ఉన్న 2 ఎకరాల పొలంను అమ్మి కొంత అప్పును తీర్చాడు. మిగతా అప్పును తీర్చలేకపోతున్నానని మద్యానికి బానిసయ్యాడు. అయితే గురువారం పట్టణంలోని ఆదర్శ్‌నగర్ వద్ద ఓ ప్రైవేట్ వెంచర్ వద్ద మద్యంలో పురుగు మందు కలుపుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పట్టణ పోలీసులు తెలియజేశారు. స్థానికుల సమాచారం మేరకు పట్టణ ఎస్సై రబ్బానీ ఖాన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కుమారుడు కాలేషావలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మస్తాన్‌కు భార్య మీరాబి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలదు.

పాఠశాలలో స్కౌట్ యూనిట్లు స్థాపించాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ పేర్కొన్నారు. గురువారం డిఇఒ కార్యాలయంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అకడమిక్ క్యాలెండర్ తయారీకి, స్కౌట్ ఉద్యమాన్ని బలోపేతం చేయటానికి జిల్లా సెక్రెటరీ ఎం.ఏడుకొండలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ పి.శ్రీనివాసరావు సూచనలతో జిల్లా అకడమిక్ క్యాలెండర్ రూపొందించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ఈనెలలో జిల్లా స్థాయిలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించి అన్ని పాఠశాలలో రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో గుంటూరు డిస్టిక్ అసోసియేషన్ మెంబర్లు, ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు, ఏఎస్ఒసి ఎస్.కె నజీర్ తదితరులు పాల్గొన్నారు.

లింగారావుపాలెం జెడ్‌పి విద్యార్థులకు ట్రిపుల్ ఐటి సీట్లు





ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని లింగారావుపాలెం జెడ్‌పి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటి సీట్లు సాధించారు. పాఠశాలకు చెందిన జయ్యద్ జావేద్ నూజివీడులో, గాండ్ల సుశాంత్ ఒంగోలులో సీట్లు సాధించారు. వీరిని హెచ్ఎం కెవి రామిరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ మీరావలి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు నంబూరు శివరామకృష్ణ అభినందించారు.



అవార్డును అందుకుంటున్న డాక్టర్ కందిమళ్ల జయమ్మ

డాక్టర్ కందిమళ్ల జయమ్మకు ఐఎంఎ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మాజీ ఎమ్మెల్యే, వయాసిస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు, రోటరీ క్లబ్ తొలి మహిళా అధ్యక్షులు, ప్రముఖ వైద్యులైన డాక్టర్ కందిమళ్ల జయమ్మను జాతీయ మెడికల్ అసోసియేషన్ వారు కమ్యూనిటీ సర్వీస్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పండరిపురంలోని తన హాస్పిటల్లో ఆమె గురువారంవిలేకర్లతో మాట్లాడారు. 53 ఏళ్లుగా వైద్య వృత్తిలో, రాజకీయ, సామాజిక సేవలు అందించినందుకుగాను అవార్డుకు ఎంపిక చేసినట్లు చెప్పారు. అవార్డు రెండ్రోజుల కిందట ఢిల్లీలోని ఐఎంఎ ఢిల్లీ భవన్లో ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

వైసిపికి పూర్వవైభవం కోసం కృషి : శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం అన్నవరంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం పర్యటించారు. భుజం నొప్పితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్న మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ పచ్చవ రవీంద్రబాబును పరామర్శించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ఓటమిపై నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, నాయకులు, కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దని చెప్పారు. వైసిపికి పూర్వ వైభవం కోసం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. వైసిపి మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ జి.చినకోటిరెడ్డి, నాయకులు పి.వెంకట్రావు, నాని పాల్గొన్నారు.



రవీంద్ర బాబును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఇతర నాయకులు

రాయితీపై కందిపప్పు, బియ్యం సరఫరా

రైతు బజారులో విక్రయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పుల్లారావు, కలెక్టర అరుణ్‌బాబు



ప్రజాశక్తి - చిలకలూరిపేట

వైసిపి పాలనలో అడ్డూ అదుపు లేకుండా పెరిగిన ధరలను తగ్గించి పేదలకు సాధ్యమైనంత ఊరట కలిగించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని రైతు బజారులో రాయితీపై కంది పప్పు, బియ్యం విక్రయాలను కలెక్టర్ అరుణ్‌బాబుతో కలసి ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యావసరాల ధరలపై ఎన్నికల్లో చంద్రబాబు చెప్పిన మాట ప్రకారం బహిరంగ మార్కెట్‌లో రూ.180 ఉన్న కందిపప్పును రూ.160కి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మరిన్ని వస్తువుల విషయంలోనూ ఈ ఊరట కలిగిస్తామన్నారు. నిత్యావసరాల ధరలను దశలవారీగా తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ధరల నియంత్రణ కోసం మిల్లర్లు, వ్యాపారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. తొలిదశలో కందిపప్పుపై కిలోకు రూ.21 తగ్గించామని, నాణ్యమైన స్టీమ్డ్ రైస్ (బీపీటీ, సోనా మసూరి) కిలో రూ.49, ముడిబియ్యం కిలో రూ.48 చొప్పున ప్రత్యేక కౌంటర్ ద్వారా విక్రయిస్తామని చెప్పారు. ఒకరికి 5 కిలోల బియ్యం, కిలో కందిపప్పు ఇస్తారని,, ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కందిపప్పు, బియ్యంపైన నిర్ణయించిన ధరలకు మించి విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ధరల నియంత్రణ కోసం ఎంపిక చేసిన రైతు బజార్లలో కందిపప్పు, బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. బయట మార్కెట్‌తో పోల్చుకుంటే నాణ్యమైన కందిపప్పు, బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు టి.రాజారమేష్, అధికారులు పాల్గొన్నారు.

డ్వాక్రాలకు రూ.120 కోట్లు రుణాల లక్ష్యం

దారిమళ్లిన నిధులన్నింటినీ రికవరీ చేస్తాం : శ్రీనిధి జిల్లా ఎజిఎం



ప్రజాశక్తి - పెదకూరపాడు

డ్వాక్రా మహిళలకు 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.120 కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు పల్నాడు జిల్లా శ్రీనిధి ఏజీఎం ఆర్.చిన్నబుల్లియ్య తెలిపారు. పెదకూరపాడు వెలుగు కార్యాలయానికి తనిఖీ నిమిత్తం గురువారం వచ్చిన ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రాసెస్ చార్జీలు, ఇతర చార్జీలు లేకుండా రుణాలు ఇచ్చేది శ్రీనిధి మాత్రమేనన్నారు. గ్రామ సంఘానికి 'ఎ' గ్రేడ్ ఉంటే రూ.75 లక్షలు, 'బి' గ్రేడ్ ఉంటే రూ.65 లక్షలు, 'సి' గ్రేడ్‌గా ఉంటే రూ.55 లక్షలు, 'డి' గ్రేడ్ ఉంటే రూ.45 లక్షలు రుణాలు ఇస్తామని తెలిపారు. వాటిని ఆ గ్రామ సంఘంలోని సభ్యులు అర్హతను బట్టి రుణం మంజూరు చేస్తామన్నారు. అచ్చంపేట మండలంలో రూ.40 లక్షలు లావాదేవీల్లో తేడాలు ఉన్నాయని, అందులో నుంచి రూ.12 లక్షలు రికవరీ చేశామని తెలిపారు. అమరావతి మండలం నుంచి రూ.15 లక్షల అవకతవకలపైనా నిగ్గు తేల్చడానికి అచ్చంపేట మండలానికి 20 బృందాలు, అమరావతి మండలానికి 20 బందాలు ఏర్పాటు చేశామని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఉండే సీసీలు, యానిమేటర్లు చేతివాటం చేసినట్లు సమాచారం ఉందని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు మొత్తం డబ్బులు రికవరీ చేస్తామన్నారు. రుణం చెల్లించేటప్పుడు నేరుగా సభ్యులే బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవాలని, నగదు ఇచ్చిన వెంటనే రసీదు పొందాలని సూచించారు. శ్రీనిధి సురక్ష స్కీమ్ కింద సభ్యురాలు అనుకోకుండా మరణిస్తే వారు తీసుకున్న శ్రీనిధి రుణం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట శ్రీనిధి మేనేజర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



నర్సరీలకు లైసెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి - పెదకూరపాడు

నర్సరీలకు లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని పెదకూరపాడు జోన్ ఉద్యానవన శాఖ అధికారి తోటకూర శ్రీనిత్య అన్నారు. పెదకూరపాడు, అమరావతి మండలాల్లోని నర్సరీ యజమానులకు ఆమె గురువారం నోటీసులు అందించారు. నర్సరీల్లోని బెడ్డులు మధ్య దూరం ఎత్తు కచ్చితంగా ఉండాలన్నారు. నర్సరీ లోపల కలుపు లేకుండా చూడాలని చెప్పారు. విత్తనాలు పోసుకునే రైతులకు బిల్లు ఇవ్వాలన్నారు. నర్సరీ ఎంట్రెన్స్ వద్ద బోర్డు తప్పనిసరిగా పెట్టాలన్నారు. ఈ నిబంధనలో పాటించకుంటే చర్యలు ఉంటాయని చెప్పారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్



ప్రజాశక్తి - పెదకూరపాడు

గ్రామాల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తామని అధికారులు, సిబ్బందిని పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్‌రెడ్డి హెచ్చరించారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో గురువారం పర్యటించిన ఆయన చెరువులోని సంపులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో సమావేశమయ్యారు. నీటి సరఫరా సక్రమంగా జరగాలన్నారు. మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని చెప్పారు. కాల్వలను శుభ్రం చేయకు ముందు, చేసిన తర్వాత పిఆర్ వన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. స్థానిక వాటర్ ప్లాంట్లలో పిహెచ్చి ఏడు శాతం కంటే తక్కువగా ఉన్నట్లు ఇటీవల పరీక్షల్లో నిర్ధారణైనట్లు తెలిపారు. వారికి పంచాయతీ ద్వారా నోటీసులు ఇవ్వాలన్నారు. ఓహెచ్ఎ ట్యాంకులను కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు.

బూట్ల సైజులు సరిపడక ఇబ్బందులు

ప్రజాశక్తి - రెంటచింతల : స్టూడెంట్ కిట్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ టీచర్లకు, ఎంఈఓలకు తలనొప్పిగా మారింది. మండలంలో 38 ప్రభుత్వ పాఠశాలలు, నాలుగు ఎయిడెడ్ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూలు, గిరిజన బాలురు పాఠశాలల్లో మొత్తం 3812 మంది చదువుతున్నారు. వేసవి సెలవులకు ముందు విద్యార్థుల పాదాల సైజుకు సంబంధించి బూట్లకు ఇండెంట్ పెట్టారు. కానీ కొంతమంది విద్యార్థులు ఇతర ప్రైవేటు పాఠశాలకు వెళ్లడం కొంతమంది విద్యార్థులు ఎదుగుదల లేకపోవడంతో సమస్య ఏర్పడింది. బూట్ల కొలతలలో తేడాలు ఉండడంతో అవి వారికి సరిపోవడం లేదు. దీంతో కొంతమంది వాటిని ఉపయోగించడం లేదు. మరికొంతమంది వేసుకుని అవస్థ పడుతున్నారు.

గ్రామసభల ద్వారా కౌల్దార్లను గుర్తించాలి

- రూ.20 వేల సాయం, పంట రుణాలు మంజూరు చేయాలి
- పలు గ్రామాల్లో కౌలురైతు సంఘం పర్యటన

ప్రజాశక్తి - నకరికల్లు

కౌలురైతులను గ్రామ సభల ద్వారా గుర్తించి భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా సిసిఆర్‌సి కార్డులను జారీ చేయడంతోపాటు వారికే అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల సాయాన్ని అందించాలని, పంట రుణాలివ్వాలని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని చేజర్ల, కుంకలగుంట, నకరికల్లు , గుండ్లపల్లి గ్రామాల్లో సంఘం నాయకులు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని సాగు భూమిలో ఎక్కువ భాగాన్ని కౌల్దార్లే సాగు చేస్తున్నారని, అయినా వ్యవసాయంలో



కౌలురైతులతో మాట్లాడుతున్న కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ

అమలవుతున్న సంక్షేమ పథకాలు వారికి దక్కడం లేదని చెప్పారు. భూ అధీకృత రైతు చట్టం-2011 ప్రకారం కౌలురైతు సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా గ్రామ సభలు జరిపి, రెవెన్యూ అధికారుల త్రిసభ్య కమిటి పరిశీలించి అర్హులకు గుర్తింపు కార్డులు మంజూరు చేశారని, అయితే 2019లో వైసిపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసి కొత్త నిబంధనలు పెట్టడం వల్ల వాస్తవ సాగుదార్లయిన కౌలురైతులకు గుర్తింపు కార్డుల అందడం కష్టమవడంతోపాటు బోగస్ కార్డులు ఎక్కువగా జారీ అయ్యాయని విమర్శించారు. నకరికల్లు మండలంలో మిచౌంగ్ తుపాను వల్ల 400 ఎకరాల వరిపంట దెబ్బతిందని, బాధితులందరికీ పంటల బీమా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలురైతులనే ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రూ.16 లక్షల పంట రుణాలివ్వాలని కోరారు. కార్యక్రమంలో జి.పిచ్చారావు, ఇ.లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, కొండానాయక్ పాల్గొన్నారు.

రైల్వే సమస్యలను పరిష్కరించండి

రైల్వే జిఎం అరుణ్ కుమార్‌కు ఎంపి శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



రైల్వే సమస్యలు పరిష్కారం కోరుతూ గురువారం సికింద్రాబాద్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను నరసరావపేట ఎంపీ లావు శ్రీకష్ణదేవ రాయలు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు ఉన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కు పిడుగురాళ్ల స్టేషన్లో స్టాపేజ్ ఇవ్వాలని కోరారు. అలాగే విజయవాడ నుండి బెంగుళూరు వరకు.. నరసరావుపేట, వినుకొండలో స్టాప్‌లతో కొత్త వందేభారత్ రైలుని ప్రారంభించాలని కోరారు. పెదకూరపాడు స్టేషన్ లో పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాపేజ్‌ని ఇవ్వాలని, సత్తెనపల్లి స్టేషన్‌లో ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ కు స్టాపేజీ ఇవ్వాలని, విశాఖపట్నం నుండి గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. పేరేచెర్ల నుండి గన్నవరం లేదా పెదవుటపల్లికి కొత్త ఎమ్ఎమ్ టిఎస్ రైలు సేవలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ విజయవంతంగా 25 సంవత్సరాల సేవలను పూర్తి చేసుకుందని, ప్రస్తుతం ఉన్న బోగీలను వందే భారత్ రైళ్ల ప్రమాణాలతో కొత్త బోగీలకు మార్చాలని కోరారు. కొత్త జిల్లా పల్నాడులో ఆర్ ఓబీలు, ఆర్యుబిలు నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, కొత్తవి మంజూరు చేయాలని కోరారు. పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, వినుకొండ, మాచర్ల, నడికుడి రైల్వే స్టేషన్లను ప్రతిష్టాత్మకమైన అమత్ భారత్ స్టేషన్ పథకం ఆధునికీకరణ చేపట్టాలని కోరారు. రైల్వే లైన్ పనులని పూర్తి చెయాలనీ కోరారు.



పంచాయతీ కార్మికులకు టెండర్ విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

పంచాయతీ కార్మికులకు టెండర్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం చేబ్రోలు గ్రామ సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ టెండర్ పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది సరైన విధానం సరికాదన్నారు. బలవంతంగా సంతకాలు పెట్టించడం అలా చేయకపోతే, ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గత 3 సంవత్సరాల నుండి యూనిఫామ్, చెప్పులు సబ్బులు, రక్షణ పరికరాలు ఇవ్వకపోవడం వలన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి హనుమంతరావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శివమ్మ, శ్రీను, శారద తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతులకు క్వింటాళ్‌కు రూ.7 వేలు చెల్లింపు

ప్రజాశక్తి - తెనాలి



తెనాలి సబ్‌కలెక్టర్‌తో మాట్లాడుతున్న నాయకులు

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించటంపై పసుపు రైతుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్‌తో పసుపు రైతుల సంఘం నాయకులు సమావేశమయ్యారు. పరిహారం ఇప్పించేందుకు చొరవ చూపిన సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ములకా శివసాంబి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.7వేలు ఇవ్వటానికి బాధ్యత తీసుకుందన్నారు. విజయవాడ మార్క్ఫెడ్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కె అచ్చంనాయుడు సమక్షంలో రైతులు, అధికారులు, కోల్డ్ స్టోరేజ్ యజమానితో చర్చలు జరిపి అంగీకార ఒప్పందం సంతకాలు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని కనీసం రూ. 10వేలైనా ఇప్పించాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ పరిహారం కలిపి రూ.7వేలకు మించి ఇవ్వలేమని మంత్రి వెల్లడించగా, దానికి రైతులు అయిష్టంగానే ఒప్పుకోవటం జరిగిందని తెలిపారు. దీనివలన రైతాంగం రూ.20 కోట్లు నష్టపోయినట్టు శివసాంబిరెడ్డి, చందు సత్యనారాయణ తెలియజేశారు. చర్చల్లో అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల సంఘం కన్వీనర్ వేములపల్లి వెంకట్రామయ్య, దేవ భక్తుని నాగ వీరభసవయ్య, నాదెండ్ల చంద్రశేఖర రావు, గద్దె శ్రీహరి, భీమవరపు సీతా రామిరెడ్డి, బొల్లిముంత రామారావు, తుంగల వీరరాఘవులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి సహకారం అందించాలి

కలెక్టర్‌ను కలసిన మేయర్

ప్రజాశక్తి-గుంటూరు



కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న మేయర్

గుంటూరు నగరాభివృద్ధికి సహకారం అందించాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని కోరారు. గుంటూరు జిల్లా కలెక్టర్‌గా ఇటీవల నియమితులైన నాగలక్ష్మిని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం కలిసి బొకే అందచేసి శుభాకాంక్షలు తెలిపి, నగరాభివద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గతంలో గుంటూరు నగరపాలక సంస్థకు కమిషనర్‌గా విధులు నిర్వహించిన సమయంలో నగరంలో రోడ్ల విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన, శివారు ప్రాంతాల అభివద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ముఖ్యంగా పుష్కరాల సమయంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి, పుష్కరాలకు వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. జిల్లా కలెక్టర్‌గా వచ్చిన నాగలక్ష్మి గతంలో నగర పాలక సంస్థకు కమిషనర్‌గా విధులు నిర్వహించినందున, గుంటూరు నగరంపై పూర్తి అవగాహన కలిగి ఉంటారని, కావున గుంటూరు నాగరాభివద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

కిడ్నీ బాధితుడు మధుబాబును ఆదుకోవాలి



నిరసన తెలియజేస్తున్న ఆటోడ్రైవర్లు

ప్రజాశక్తి-గుంటూరు :కిడ్నీ బాధితుడు గార్లపాటి మధుబాబును మోసం చేసిన బాధ్యులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, మధు బాబును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల గురువారం గుంటూరు బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆటో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ, సిఐటియు నగర కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అనేకమంది ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత కొంత కాలంగా మోటారు వాహన చట్టాల్లో సవరణలు చేస్తూ రవాణా కార్మికులపై పెనుభారాలు మోపుతుందన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచారన్నారు. చిన్న తప్పులకు పెద్ద శిక్షలు విధించే విధంగా భారతీయ న్యాయ సంహితలో మార్పులు చేశారన్నారు. పెనాల్టీలు పెంచారన్నారు. ప్రతినెల ఫైనాన్స్ కిస్తీలు చెల్లించలేక, బాడుగలు లేక, కుటుంబ పోషణకు అప్పులు చేసి, ఆ అప్పులు తీర్చటానికి డ్రైవర్లు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో కొంతమంది కిడ్నీలు అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ క్రమంలోనే మధుబాబు మోసానికి గురయ్యాడన్నారు. కిడ్నీ ఇస్తే రూ.30 లక్షలు ఇస్తామని నమ్మించి, కిడ్నీ తీసుకున్నాక అతన్ని మోసం చేశారన్నారు. అంతేకాకుండా ముందు ఏడమపక్క కిడ్నీ తీసుకుంటామని చెప్పి, ఆస్పత్రికి వెళ్ళిన తర్వాత కుడిపక్క కిడ్నీ తీసుకోవడంతో అన్యాయమన్నారు. అంతేకుండా వాళ్లకు అనుకూలంగా మధుబాబు ఆధార్ రికార్డు అన్నీ మార్చుకున్నారన్నారు. మొత్తంగా రూ.1లక్ష చేతిలో పెట్టి, మిగిలిన డబ్బులు ఇవ్వం, ఏమి చేస్తావో చేసుకో అని బెదిరించటం దుర్మార్గం అన్నారు. కావున నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, మధుబాబుకు న్యాయం చేయాలని కోరారు.

నల్లపాడు సిఐగా వంశీధర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



నల్లపాడు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కె.వంశీధర్ గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. నల్లపాడు సిఐగా ఉన్న నరేష్ అధికారులు విఆర్‌కు పంపారు. ఆయన స్థానంలో వంశీని నియమించారు. బాధ్య తలు స్వీకరించిన అనంతరం ఆయన ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ నిష్పక్షపాతముగా బాధ్యతలు నిర్వర్తించాలని శాంతిభద్రతలు కాపాడాలని అరాచక శక్తుల మీద ఉక్కు పాదం మోపాలన్నారు.

విజ్ఞాన్‌లో రోబోట్ మాన్యుఫాక్చరింగ్ హబ్

ప్రజాశక్తి-గుంటూరు : భవిష్యత్తులో రోబోటిక్స్ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని రోబోకప్లర్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో ప్రవీణ్ మల్లా అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజినీరింగ్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజినీరింగ్ (రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్) విభాగంలో 'రోబోకప్లర్స్ సెమి-హ్యూమనాయిడ్ రోబోట్ మ్యానుఫాక్చరింగ్ హబ్' ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మల్లా మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వాన్స్‌డ్ రోబోటిక్స్ లేబొరేటరీతో మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ హబ్ వల్ల విద్యార్థులతోపాటు పరిశోధనా అధ్యాపకులు రోబోట్‌లను రూపొందించడం, వాటిని అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా వాటిని వాణిజ్యీకరణ కోసం మార్కెట్‌లోకి తీసుకెళ్లే అద్భుతమైన అవకాశం వస్తుందన్నారు. ఇండస్ట్రీ అవస రాలను దృష్టిలో ఉంచుకుని ఆవిష్కర ణలను ప్రోత్సహించడంతో పాటు విద్యా ర్థులకు ప్రాక్టికల్‌గా మల్టీడిసిప్లనరీ నాలెడ్జ్ అను భవం వస్తుందన్నారు. కార్యక్ర మంలో వీసీ ప్రొఫెసర్ పి.నాగభూ షణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు పాల్గొన్నారు.



రోబోట్ హబ్‌ను ప్రారంభిస్తున్న ప్రవీణ మల్లా, వీసీ తదితరులు



దుగ్గిరాల వద్ద తుంగభద్ర కాల్వకు నీరు విడుదల చేసిన అధికారులు

సాగునీరు విడుదల

ప్రజాశక్తి - దుగ్గిరాల

కృష్ణ పశ్చిమ డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్ కు బుధవారం తాడేపల్లి వద్ద కృష్ణానది నుండి విడుదల చేసిన 500 క్యూసెక్కుల నీరు బుధవారం రాత్రి డెల్టా సెంటర్ సబ్ డివిజన్ కేంద్రం దుగ్గిరాల వరకు చేరినవి. గురువారం మరో 11 16 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దీనితో ప్రధాన కాలువకు 16 16 విడుదల అవుతుంది. 203 క్యూసెక్కులు బ్యాంక్ కెనాల్ (రేపల్లె కాలువకు) విడుదల చేయగా 14 13 నీటిని తుంగభద్ర (మద్రాస్) కాలువకు విడుదల చేశారు. మరోవైపు రైతులు డెల్టాలో వెదసాగుక వరి విత్తనాలు చల్లుతున్నారు.



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న అధికారులు

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు గురువారం స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పిఎం పోర్షన్ మధ్యాహ్నభోజనంలో ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎండి ఖాసిం, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి మధ్యాహ్న భోజనం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తర్వాత విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

మొండిగేటు వద్ద అవుట్‌ఫాల్ డ్రెయిన్‌ను విస్తరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని మొండిగేటు వద్ద అవుట్‌ఫాల్ డ్రెన్ రైల్వేక్రాసింగ్‌కు వేగంగా చర్యలు తీసుకోవడానికి జిఎంసితో పాటు రైల్వే అధికారులు మరింత దష్టి సారించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కోరారు. గురువారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక పాత గుంటూరులోని మొండిగేటు రైల్వేట్రాక్ వద్ద అవుట్‌ఫాల్ డ్రైన్ క్రాసింగ్ అంశంపై జిఎంసి ఇంజినీరింగ్, రైల్వేడివిజనల్ ఇంజినీర్లతో ఎమ్మెల్యే సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమస్య షుమారు 30 ఏళ్ల నుండి అపరిష్కృతంగా ఉందన్నారు. నగరంలో 4 మీటర్ల అవుట్‌ఫాల్ డ్రైన్ నుండి వచ్చే మురుగు, వర్షం నీరు మొండిగేటు వద్ద ట్రాక్ కింద కేవలం 1.5 మీటర్లు మాత్రమే వెంట్ నుండి వెళ్లడం వలన నీరు పూర్తి స్థాయిలో బయటకు వెళ్లకపోవటంతో పాతగుంటూరులోని పలు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. దీని వలన పలు కాలనీల ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో, రైల్వే ట్రాక్ మునిగి రైళ్ల రాకపోకలకు కూడా అంతరాయం కల్గుతుందన్నారు. కనుక నగరపాలక సంస్థతో పాటు రైల్వే అధికారులు కూడా సమస్య పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. తదుపరి సమావేశం నాటికి సమస్య పరిష్కారానికి నిర్దిష్ట ప్రతిపాదనలు, టైంలైన్ కార్యాచరణ సిద్ధం అయ్యేలా రైల్వే, జిఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిఎంసి ఎస్‌ఈ శ్యాంసుందర్, ఈఈ కోటేశ్వరరావు, రైల్వే డివిజినల్ ఇంజినీర్ సుదర్శనరెడ్డి, జిఎంసి డిఈఈ శ్రీధర్, ఏఈ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

హామీ ఇచ్చి ఆరునెలలైనా దక్కని పరిహారం



సమావేశంలో మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు

ప్రజాశక్తి - క్రోసూరు

మిర్చి నకిలీ విత్తనాల ద్వారా గత ఖరీఫ్‌లో నష్టపోయిన బాధిత రైతుల సమావేశం మండల కేంద్రమైన క్రోసూరులోని ఆమంచి విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ అచ్చంపేట మండలం తాళ్లచెరువలో 100 మంది రైతులు 250 ఎకరాల్లో గతేడాది యుఎస్-450 రకం మిర్చి విత్తనాలు వేసి నష్టపోయారని గుర్తు చేశారు. పూత, పిందె సరిగా రాకపోవడంతో మొదటి దశలోనే సంబంధిత విత్తన కంపెనీ, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా రైతులకు న్యాయం చేయలేదని చెప్పారు. కంపెనీపై రైతులు ఒత్తిడి తేవడం వల్ల సెప్టెంబర్‌లో కంపెనీవారు పైరును పరిశీలించి జనవరి నుండి పంట వస్తుందని చెప్పటంతో రైతులు వేచి చూశారని, మార్చి వరకు వేచిఉన్నా పంట రాకపోవడంతో రైతులు ఆందోళన చేశారని తెలిపారు. సమస్యను స్థానిక హార్టికల్చర్ ఆఫీసర్, వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లడంతో కంపెనీ వారు పొలాలను పరిశీలించి నష్టపరిహారం ఇస్తామని హామీనిచ్చి ఆరు నెలలైనా ఇంకా ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా ఎకరాలకు రూ.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని, లేకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు, ఎ.ఆంజనేయులు, టి.హనుమంతరావు, కె.గోపికృష్ణారెడ్డి, బాధిత రైతులు కిషోర్‌రెడ్డి, ఎ.కస్పారెడ్డి, తిరుమలరెడ్డి, అశోక్‌రెడ్డి, టి.రాయపరెడ్డి పాల్గొన్నారు.

బంగారం కోసం బ్యాంకు వద్ద ఆందోళన

బంగారాన్ని మాయం చేసిన ఘటనలో పెండింగ్‌లో ఉన్న ఖాతాదార్లందరికీ బంగారాన్ని తిరిగివ్వాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు దొడ్లేరులోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు (సిజిజిబి) గురువారం ఆందోళన చేశారు. రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ దాదాపు ఏడాది క్రితం బ్యాంకు సిబ్బంది, అప్రైజర్ నాగార్జున వల్ల పోయిన బంగారాన్ని ఖాతాదార్లకు ఇచ్చి సమస్యను పరిష్కరించాలని, లేకుంటే మళ్లీ ఆందోళన చేస్తామని చెప్పారు. ఆందోళన వద్దకు వచ్చిన బ్రాంచ్ మేనేజర్ శివశంకర్ మాట్లాడుతూ ఇప్పటికే 220 ఖాతాదారుల సమస్య పరిష్కారమైందని, మళ్లీ 80 మంది ఖాతాదారుల పరిశీలించి రెండోసారి విచారణ చేసి పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం మేనేజర్‌కు రైతులు, నాయకులు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎ.ఆంజనేయులు, ఆర్.వెంకటేశ్వర్లు, టి.హనుమంతరావు, కె.గోపికృష్ణారెడ్డి, రావూఫ్, పి.ఈశ్వర్‌రెడ్డి, కళ్యాణి బాయ్, అనంతరామిరెడ్డి, ఎన్.భూలక్ష్మి పాల్గొన్నారు.



మేనేజర్‌కు వినతిపత్రాన్ని ఇస్తున్న రైతులు, నాయకులు



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు, సభ్యులు

రోటరీక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే పతిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక గ్రాండ్ వెంకటేష్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా వారణాసి శరత్ కుమార్ శాస్త్రి, కార్యదర్శిగా కొల్లా సుబ్బారావు, కోశాధికారిగా జంపని శ్రీనివాసరావు, ఇతర కార్యవర్గ సభ్యులతో రోటరీ 3150 జిల్లా గవర్నర్ కె.శరత్ చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. రోటరీ జిల్లా మాజీ గవర్నర్ అన్నే రతన ప్రభాకర్, రోటరీ ప్రముఖులు శివరంజని, ఎస్.దినేష్‌రెడ్డి, కొల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం ముఖ్యఅతిథి అయిన ఎమ్మెల్యే పుల్లారావు ద్వారా విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. లింగయ్య చౌదరి, మనోజ్ కుమార్, ఎల్.రఘురామిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఎ.మోహన్, కె.రాజు, పి.వెంకటరమణ, దాసు నాయన, చెంచుపున్నయ్య పాల్గొన్నారు.



రోగులతో మాట్లాడుతున్న ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్

104 వైద్యసేవలపై పరిశీలన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : రోగులకు వైద్యసేవలు బాగా అందించాలని 104 సిబ్బందిని ఆరోగ్యశ్రీ పల్నాడు జిల్లా కో-ఆర్డినేటర్ జి.చంద్రశేఖర్ ఆదేశించారు. మండలంలోని రామకృష్ణాపురంలో 104 వాహనం ద్వారా రోగులకు అందిస్తున్న వైద్యసేవలను ఆయన గురువారం పరిశీలిం చారు. 104 ద్వారా అందుతున్న వైద్య సేవలు గురించి డాక్టర్ గౌతమిని, రోగులను అడిగి తెలుసుకున్నారు. అనం తరం మందులను తనిఖీ చేసి వాహన సామర్థ్యాన్ని పరిశీలిం చారు. అనంతరం సత్తెనపల్లి పట్టణంలో ఆరోగ్యశ్రీ పథకం ఉన్న ప్రైవేటు ఆసుపత్రులను చంద్రశేఖర్ తనిఖీ చేశారు.

ఆధారం లేని కథనాలు : ఎమ్మెల్యే జీవీ

ప్రజాశక్తి - వినుకొండ : విశాఖ స్టీల్ ప్లాంట్‌పై డెక్కన్ క్రానికల్ ఇంగ్లీష్ పత్రిక ఆధారాలేమీ లేకుండా కథనాలు రాయడం సరికాదని, ఇది బాధ్యతారాహిత్యమని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాజకీయ లబ్ధి కోసం వేలాది మంది కార్మికులను క్షోభకు గురిచేసిన ఆ పత్రికపై చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఏపీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై యూటర్న్ తీసుకుందని డెక్కన్ క్రానికల్ పత్రిక తప్పుడు కథనం ప్రచురించి ప్రజల్లో అభద్రతాభావాన్ని సృష్టించడం చట్ట విరుద్ధమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు.

మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - బెల్లంకొండ : మండలంలోని ఎమ్మాజీగూడేనికి చెందిన టిడిపి కార్యకర్త రామనబోయిన పెద్దఅల్లయ్య ప్రమాదవశాస్తూ మరణించిన నేపథ్యంలో ఆ కుటుంబాన్ని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదుకున్నారు. కార్యకర్త సంక్షేమ నిధి నుంచి మృతుని కుటుంబానికి రూ.2 లక్షల సాయం అందేలా చేశారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని శకుంతల గ్యాస్ట్రో మరియు లివర్ కేర్ (డాక్టర్ దత్తు గారి హాస్పిటల్) హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫిరంగిపురం మండలం నుదురుపాడు పాలకేంద్రం సెంటర్‌లో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో నుదురుపాడు, కంద్రిక, వేమవరంగ్రామాల ప్రజలు వైద్య సేవలు పొందారు. డాక్టర్ ఐలా శ్రీనివాస్ గ్యాస్ట్రబుల్, జీర్ణకోశ లివర్ తదితర వ్యాధులకు, డాక్టర్ నరేంద్రనాథ్ దత్తు సాధారణ వ్యాధులైన జ్వరం, జలుబు, దగ్గు, బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ ఐలా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. పరిసరాల పరిశుభ్రతో సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని, వర్షాకాలం దష్ట్యా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు రావడానికి అవకాశం ఉండదని సూచించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. క్లోరినేషన్ చేసిన నీటిని, గాని కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి, వేడి ఆహారపదార్థాలను తీసుకోవాలని ప్రతి ఒక్కరూ వ్యక్తి గత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నిల్వ నీటిపై మూతలను ఉంచాలని, జ్వరం, నీళ్ల విరేచనాలు ఇలా ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే వైద్యుణ్ణి సంప్రదించి, పరీక్షలు చేయించుకోవాలని వైద్యుని సూచన మేరకు చికిత్స పొందాలని సూచించారు.



పరీక్షలు చేయించుకుంటున్న రోగులు

ఘర్షణలో 24 మందిపై కేసు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే ఆంజనేయ స్వామి మాన్యంలో బుధవారం రాత్రి జరిగిన ఘర్షణలకు సంబంధించి ఇరు పక్షాలకు చెందిన 24 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. డి.నారపరెడ్డి, లూర్దుమేరీ గొడవపడి ఒకరుపైన ఒకరు ఫిర్యాదులు చేసుకోవడంతో కేసు నమోదు చేశామన్నారు.



క్షేత్ర పరిశీలనకు ప్రాధాన్యమివ్వాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

క్షేత్ర పరిశీలనకు ప్రాధాన్యమివ్వాలని పెదకూరపాడు జోన్ ఉద్యానవన శాఖ అధికారి టి.నిత్య అన్నారు. స్థానిక ఉద్యానవన శాఖ కార్యాలయంలో అచ్చంపేట, అమరావతి, పెదకూరపాడు మండలాల్లోని గ్రామ ఉద్యానవన సహాయకులతో గురువారం సమావేశమయ్యారు. ఉద్యానవన పంటలను తప్పనిసరిగా పరిశీలించి రైతులకు సలహాలు ఇవ్వాలని చెప్పారు. ఉద్యానవంటల ద్వారా అధిక దిగుబడి సాధించేందుకు కృషి చేయాలన్నారు.

జనాభా నియంత్రణపై అవగాహన ర్యాలీ



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రంమైన రొంపిచర్ల, మండలంలోని వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రపంచ జనాభా దినోత్సవం, డెంగీ, మలేరియా నివారణ మాసోత్సావాలు గురువారం నిర్వహించారు. వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మర్రిచెట్టుపాలెంలోని అన్ని పాఠశాలల్లో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ఎస్.రేవతిభాయి మాట్లాడుతూ జనభా పెరుగుదల అనర్థాలను వివరించి కుటుంబ నియంత్రణ పాటించాలని సూచించారు. దోమల ఉధృతి, కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులను వివరించారు. రోగాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ ఇఒ సురేష్ కుమార్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఇన్నారావు ఆధ్వర్యంలో గురువారం అవగాహనా కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. సిహెచ్ఒ సాంబశివరావు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

చిన్న కుటుంబమే చింతలేని కుటుంబమని, జనాభా పెరిగే కొద్దీ రకరకాల సమస్యలు ఏర్పడతాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమాదేవి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించారు. వివాహ వయసు నిర్ధారణను కచ్చితంగా పాటించాలని, కాన్పునకు, కాన్పునకు మధ్య మూడేళ్ల వ్యవధి ఉండేలా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ ఆంజనేయులు శర్మ, సూపర్వైజర్ కోటేశ్వరరావు, లక్ష్మిప్రసన్న, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సిఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వై.నాగార్జున యాదవ్‌పై చర్యలు తీసుకోవాలని సత్తెనపల్లి టిడిపి నాయకులు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఇటీవల ఓ ఎలక్ట్రానిక్ మీడియా చానల్ డిబెట్‌లో పాల్గొన్న నాగార్జున యాదవ్.. అలిపిరి సంఘటనలో చంద్రబాబు తప్పించుకున్నారు.. ఈసారి తప్పించుకోలేరు.. అంటూ కుట్రపూరితంగా, అమర్యాదగా మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీ జి.గురునాథబాబుకు ఫిర్యాదు ఇచ్చారు. ఇచ్చినవారిలో టిడిపి నాయకులు టి.చంద్రశేఖర్ యాదవ్, జి.శ్రీనివాసరావు, ఎం.శారదాదేవి, కె.రామకృష్ణ ఉన్నారు.





కెప్టెన్ విజయప్రసాద్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-తెనాలి: దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్పవ్యక్తి కెప్టెన్ విజయప్రసాద్ అని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు వేజళ్ళ ఉమామహేశ్వర్ అన్నారు. విజయప్రసాద్ 36వ వర్ధంతి వేడుకలు గురువారం స్థానిక చెంచుపేటలోని స్వగృహంలో నిర్వహించారు. విజయప్రాద్ తండ్రి వైఎల్ నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ఒక్కగానొక్క కుమారుడిని దేశరక్షణకు పంపిన తల్లిదండ్రులు వైఎల్ నారాయణ, మీనాకుమారి దంపతులని ప్రశంసించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు కావాలని కలలు కంటారని, అందుకు భిన్నంగా కేవలం 12వ తరగతితోనే విజయప్రసాద్ ను సైన్యంలో చేర్చటం గొప్ప విషయమన్నారు. మన దేశం నుంచి శ్రీలంక వెళ్ళిన శాంతి దళంలో పనిచేస్తున్న సమయంలో తమిళ ఈలం టైగర్ ప్రభాకరన్ వర్గంతో జరిగిన బీకర పోరులో విజయప్రసాద్ ప్రాణాలొదిరారని చెప్పారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగం గొప్పదన్నారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జి.మురహరిరావు, ఆర్ ఆనందరావు, భుజంగరావు, వేజళ్ళ నవ్య పాల్గొన్నారు. .

రైతు బజార్లో బియ్యం, కందిపప్పు విక్రయాలు

తెనాలిలో ప్రారంభించిన సబ్‌కలెక్టర్ ప్రఖర్ జైన్

ప్రజాశక్తి-తెనాలి

బియ్యం, కందిపప్పు ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో తక్కువ ధరలకు విక్రయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రైతు బజార్లద్వారా తక్కువ ధరలో ప్రజలకు విక్రయించేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక రత్నాటాకీస్ కూడలి రైతు బజార్లో పంపిణీని సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ప్రారంభంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యం స్టీమ్ రకం కేజి 49, సాధారణ రకం కేజి రూ.48కి, కందిపప్పు కేజి రూ.160 చొప్పున విక్రయిస్తున్నట్లు చెప్పారు. ధరల నియంత్రణలో భాగంగా ప్రభుత్వం చొరవచూపిందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఏఎస్‌ఓ వాణి, డిప్యూటీ తహశీల్దార్ జి.మూర్తి, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రామకృష్ణ, పావులూరి రాంబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు : రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్య ంలో స్థానిక రైతు బజార్ లో నాణ్యమైన స్టీమ్ బియ్యం, దేశవాళీ కందిపప్పు అందించే స్టాల్‌ను స్థానిక తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్ ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు బజార్ ఈవో టి. నాగమణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బివి చౌదరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి : రైతు బజార్లో కందిపప్పు, బియ్యం సబ్సిడీపై అందించాలని ఉద్దేశంతో పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో మంగళగిరి రైతు బజార్లో గురువారం ప్రత్యేక



తెనాలిలో పంపిణీ ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్

కౌంటర్‌ను టిడిపి మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య ప్రారంభించారు. కేజీ కందిపప్పు రూ.120, బియ్యం కేజీ రూ.48, 49కి అందిస్తారు. కార్యక్రమంలో ఎమ్మార్వో ఎన్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్ దుర్గారావు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరిలో ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభిస్తున్న నందం అబద్దయ్య



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఇందిరా

ధూమపానం హానికరం

ప్రజాశక్తి - దుగ్గిరాల

పొగ త్రాగటం వలన త్రాగే వారికే గాక చుట్టుపక్కల వారికి కూడా హానికరమని స్థానిక పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఇందిరా అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పొగ త్రాగటం వలన కలిగే దుష్పరిణామాలు విద్యార్థులకు వివరించారు. ఇంట్లో పెద్దలు ధూమపానం చేస్తుంటే వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు కే శ్రీనివాసరావు కె లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు బాలసుందరం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శోభాయాత్రను ప్రారంభించిన మంత్రి లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి



మంగళగిరిలో ఇస్కాన్ ఆధ్వర్యాన జగన్నాథుని రథయాత్ర గురువారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట గౌతమ్ బుద్ధ రోడ్డుపై రాష్ట్ర విద్య ఐటి ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు. ఇప్పుడు అందరి దృష్టి మంగళగిరి వైపే ఉంది ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికారి సంస్థ ఆదేశానుసారం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో మోటారు వాహనాల సంబంధిత చట్టాలపై అవగాహన ర్యాలీ జరిగింది. గురువారం మంగళగిరి పట్టణం లోని స్థానిక కోర్టు ప్రాంగణంలో నుండి మోటారు వాహనాల సంబంధిత చట్టాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అక్కడ నుంచి స్టేషన్ రోడ్డు, గౌతమ్ బుద్ధ రోడ్, మెయిన్ బజార్ గుండా, అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారంలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలన్నారు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి వై నాగరాజు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, సిహెచ్ వి రామకృష్ణ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే సురేష్ బాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ సారథి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంగారపాటి బాలమురళీకృష్ణ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య రథానికి విశేష స్పందన

ప్రజాశక్తి - దుగ్గిరాల : ఎన్నికల ముందు అందించిన సంక్షేమ పథకాలు కొనసాగించడమే కాక గెలిచిన అనంతరం మరిన్ని సేవలు అందిస్తారని టిడిపి నాయకులు గద్దె శ్రీనివాస్ అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన సం చార వైద్య వాహనాన్ని ఎన్నికల కోడ్ కారణంగా నిలిపి వేశారు. తిరిగి గురువారం మండల కేంద్రం దుగ్గిరాలలోని ముర్తుజా నగర్ జండా చెట్టు వద్ద సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ లోకేష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సాయంత్రం వరకు దాదాపు 100 మందికి డాక్టర్ నవీన్ వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు బిపి పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు అందజేశారు కార్యక్రమంలో షేక్ బాషా, షేక్ ఫిరోజ్, రషీద్, తాజిద్దీన్ ప్రసాద్ పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వివిఎన్ డైమండ్ కెసిజిఎఫ్ ఆర్ రవిచంద్రన్ పెళ్లిరోజు సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా మెడికల్ క్యాంప్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా వాసవి క్లబ్ వనిత ఆంధ్రాప్యారిస్ ఆధ్వర్యంలో గురువారం హ్యాపీ హాస్పిటల్ లో మహిళలకు గర్భసంచి క్యాన్సర్ నిరోధక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ పిడియాట్రిక్ డాక్టర్ పవని ప్రియాంక గర్భాశయం ముఖద్వార క్యాన్సర్ పై



డాక్టర్ పవని ప్రియాంకను సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం క్లబ్ సభ్యులు డాక్టర్ ప్రియాంకను సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వివిఎన్ గంగిశెట్టి లీలారాణి, కార్యదర్శి గోళ్లపూడి అనురాధ, కోశాధికారి ముక్కలగడ్డ విజయ లక్ష్మి, ఐఈసి ఆఫీసర్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి లక్ష్మికుమారి, కొత్తమాసు పద్మావతి పాల్గొన్నారు.



ప్రసాద్‌ను అభినందిస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు

మానవత సంస్థ చైర్మన్‌కు అభినందన

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తెనాలి ఏరియా చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఓంకార్ గ్రాఫిక్స్ అధినేత కటకం వెంకట ప్రసాద్‌ను ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అభినందించింది. ప్రజాసేవలో మరింత మెరుగైన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు ఎ.బాలచంద్రమౌళి, తెనాలి యూనిట్ కార్యవర్గ సభ్యులు జి.రవికుమార్, డి.శ్రీనివాసరావు, టి.దురా ృశివరామ కృష్ణప్రసాద్, షేక్ బాషిద్ పాల్గొన్నారు.



యూనియన్ జండా ఆవిష్కరణలో సాంబశివరావు

ఘనంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-తెనాలి

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియర్ 73వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం డిపో ఆవరణలో నిర్వహించారు. యూనియన్ జండాను డిపో చీఫ్ అడ్వయిజర్ బి.సాంబశివరావు ఆవిష్కరించారు. ఉద్యోగుల సమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుదీర్ఘపోరాటాలు, వాటి ఫలితాలను ఆయన వెల్లడించారు. భవిష్యత్‌లోనూ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జోనల్ ఛీఫ్ వైస్ ప్రెసిడెంట్ పి.యల్లమందయ్య, జిల్లా కార్యదర్శి ఇ.విజయకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ రాజేష్ ఖన్నా, పి.వీరయ్యబాబు, ఆర్ ముక్తేశ్వరరావు, ఎవి.కృష్ణారెడ్డి, వైఎస్ఎస్ రావు, డిపో అధ్యక్ష కార్యదర్శులు కె.బాబు, ఎన్,సుధాకర్ పాల్గొన్నారు.

నేడు రాజధానిలో కృతజ్ఞతాయాత్ర

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కృతజ్ఞతా యాత్ర నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు వెంకటపాలెం గ్రామంలో యాత్ర ప్రారంభమవుతుంది. వెలగపూడి, మందడం మల్కాపురం గ్రామం వరకు యాత్ర కొనసాగుతుంది. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు, అమరావతి రైతులు, రైతు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని టిడిపి మండల అధ్యక్షులు ధనేకుల సుబ్బారావు కోరారు.

అవగాహనతోనే అతిసార నియంత్రణ సాధ్యం

ప్రజాశక్తి-తెనాలి : చిన్నపిల్లల్లో వచ్చే అతిసార వ్యాధి నియంత్రణ అవగాహనతోనే సాధ్యమని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె హెలెన్ నిర్మల అన్నారు. స్థానిక మున్సిపల్ మెప్మా సమావేశ మందిరంలో గురువారం డ్వాక్రా గ్రూపు మహిళలకు అతిసార వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డాక్టర్ హెలెన్ నిర్మల మాట్లాడుతూ కలుషిత ఆహార పదార్థములు తీసుకోకూడదని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. రెండు, మూడు విరోచనాలు అయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించు కోవాలన్నారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వి మాధవరావు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు సభ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు డాక్టర్ సలహా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎ బాలచంద్రమౌళి, ఎ సౌజన్య , ఎం అప్పారావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రత్తిపాడు : మండల పరిధి నడింపాలెం గ్రామ పంచాయతీ జడ్‌పి హెచ్ హైస్కూల్లో 'స్టాప్ డయేరియా' అంశం పై గ్రామ ఇన్చార్జ్ సర్పంచ్ పాలెపు కుమారి అధ్యక్షతన అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించారు. సదస్సు లో జల్ జీవన్ మిషన్ ప్రోగ్రాం మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ డయేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం డిపార్ట్మెంట్ ఐఇసి కోఆర్డినేటర్ షఫీ పంచాయతీ కార్య దర్శి షేక్ ఖాజా, ఐ టి సి మరియు ఫినిష్ సొసైటీ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంహెచ్‌ఓ డాక్టర్ హెలెన్ నిర్మల



నడింపాలెంలో అవగాహన ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ఎఎన్‌యు డిగ్రీ 4వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల



ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఏప్రిల్‌లో నిర్వహించిన డిగ్రీ నాలుగవ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి ఫలితాలను గురువారం తాత్కాలిక రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్య కోల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదనపు పరీక్షల నియంత్రణ అధికారి రెడ్డి ప్రకాష్ మాట్లాడుతూ బీకాం, బీఎస్సీ, బిఎ, బి సి ఎ, బి బి ఎ, బి ఏ ఓ ఎల్ కోర్సుల ఫలితాలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు 14,544 మంది హాజరు కాగా 8439 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్ సైట్ లో పొందుపరిచినట్లు వివరించారు. రీ వాల్యూయేషన్‌కు ఈనెల 25వ తేదీలోగా ఒక్క పేపర్‌కు రూ.1240 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంలో ప్రొఫెసర్ బి.సత్యనారాయణ, డాక్టర్ సుధాకర్, డాక్టర్ భబిత తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఎమ్మెల్సీ లక్ష్మణరావుకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గుంటూరు

నీతి, నిజాయితీకి ఆదర్శంగా నిలిచిన నిరంతర అధ్యయన శీలి శాసనమండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు ఆదర్శ ప్రాయులు అని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్యామలానగర్‌లోని లక్ష్మణరావు స్వగృహంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మిత్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో లక్ష్మణరావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ గత ఐదు దశాబ్దాల కాలంలో విద్యార్థి ఉద్యమ నాయకునిగా, ఉపాధ్యాయ ఉద్యమ నేతగా, జన విజ్ఞాన వేదిక నేతగా, శాసనమండలి సభ్యులుగా అవిరళ కషి చేశారన్నారు. వేలాదిమంది విద్యార్థులకు పోటీ పరీక్షలలో శిక్షణ ఇచ్చి వందలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులను రూపొందించారని కొనియాడారు. నిరంతరం సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను అధ్యయనం చేస్తూ పరిష్కార మార్గాలను చూపిస్తూ శాసనమండలిలో ప్రజల గొంతుకగా మారినారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం మంత్రులను, అధికారులను కలుస్తూ ఆయా సమస్య ల పరిష్కారం కోసం శ్రమపడేవారన్నారు. నేటి రాజకీయ నేతలు కె.యస్.లక్ష్మణరావు ను ఆదర్శంగా తీసుకుని కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు వి కైలాస్ నాథ్, రామచంద్రరావు, రామారావు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, అర్బన్ డిఐ, కాసిం, జిల్లా యుటిఎఫ్ నాయకులు కె. కళాధర్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రచురణ సంఘం చైర్మన్ ఎం. హనుమంతరావు, పసుపులేటి శ్రీధర్, కుర్ర శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, ఏపీ రెసిడెన్షియల్ సంఘం నాయకులు పి.వి.మల్లేశ్వర్ ఉపాధ్యాయులు అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్‌పై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న జూపూడి రంగరాజు

ప్రజాశక్తి-గుంటూరు

బి.ఫార్మసీ విద్యార్థులు ఔషధ రంగంతో పాటు జాతీయ స్థాయిలో నిర్వహించే ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించి, సమాజ సేవలో భాగం కావాలని హిందూ ఫార్మసీ చైర్మన్ జూపూడి రంగరాజు అన్నారు. గురువారం కళాశాలలో బి.ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జూపూడి రంగరాజు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం మాట్లాడుతూ పిజి ఈసెట్, జిప్యాట్ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.డాక్టర్ పి.సీతారామయ్య మాట్లాడుతూ బి.ఫార్మసీ విద్యార్థులు ఎం.ఫార్మసీ చదివితే ఉత్తమ ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదన రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, బి.ఫార్మసీ అధ్యాపకులు ఎన్.విజయలక్ష్మి, డాక్టర్ పి.జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లక్ష్మీపురంలోని శ్రీచైతన్య ఆధ్వర్యంలో గురువారం 'గ్రీన్ ఇండియా మిషన్' అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య ఎజిఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవుల రక్షణ, పునరుద్ధరణ, అభివృద్ధి, ఈ మిషన్ లక్ష్యం అని చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం. వినీత, కోఆర్డినేటర్ మూర్తి, డీన్ హరిబాబు, ఏఓ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

జిల్లాలో పలుచోట్ల ప్రపంచ జనాభా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కలక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి 'ప్రపంచ జనాభా దినోత్సవం' పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ వివిధ కేటగిరీలలో గెలుపొందిన వారిని లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేశారు. పిపిఐయుసిడి కేటగిరిలో ఎం.సంధ్యారాణి (రూ.5వేలు), వ్యాసక్టమి కేటగిరీలో జె.రంజిత్‌కుమార్ (రూ.5వేలు), తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతి 'అంతర' కేటగిరి క్రింద డాక్టర్ భారతి (రూ.5వేలు) ఎంపిక అయ్యారు. ఉత్తమ వాసెక్టామీ సర్జన్ క్రింద జిజిహెచ్ డాక్టర్ పి.రామారావు, (రూ.7వేలు), ఉత్తమ పిపిఐయూసీడీ సర్జన్ కింద తెనాలి జిల్లా ఆసుపత్రి డాక్టర్ మానస (రూ.8వేలు) ఎంపికయ్యారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.కె.విజయలక్ష్మి, డిపిఎంఒ డాక్టర్ సిహెచ్. రత్నమన్మోహన్, ఎస్ఒ పద్మజ, డెమో ఎ.జయప్రసాద్, ఏఎస్ఒ ఉమాజ్యోస్ఫిన్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

స్టెప్ ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-గుంటూరు : యువజన సర్వీసుల శాఖ, స్టెప్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక బ్రాడీపేటలోని మాజేటి గురవయ్య డిగ్రీ కాలేజిలో ప్రిన్సిపాల్ బోస్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ కాలేజి పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు జె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1997 నుండి ప్రపంచ జనాభాను లెక్కించటం ప్రారంభించారని, జనాభా పెరుగుదల ప్రకృతి వనరులపై ఏ విధంగా ప్రభావం చూపుతుందో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ బి.రాధిక, సూపరింటెండెంట్ సిహెచ్.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.వేణుగోపాలరావు పాల్గొన్నారు.

వృత్తివిద్య కళాశాలలో వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం గుంటూరు ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో విద్యార్థినులకు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శనక్కాయల ఉదయ్ శంకర్ హాజరై ప్రసంగించారు. విద్యార్థినులకు జనాభా నియంత్రణపై విలువైన సూచనలు చేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, సెక్రెటరీ కె.సతీష్, పూర్వ ప్రిన్సిపాల్ పి.సుధాకర్ చేతల మీదుగా విద్యార్థినులకు అల్పాహారం అంద జేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్‌సిసి కోఆర్డినేటర్ ఎన్.శరత్ పర్యవేక్షించారు.



జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటాము. ప్రపంచ జనాభా సమస్యలు మరియు సమాజంపై జనాభా పెరుగుదల ప్రభావం గురించి అవగాహన కల్పించడం కోసం ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నాము. భూమి మీద జనాభా భారం పెరుగుతున్న కొద్దీ మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. జనాభా పెరుగుదల ప్రభావాలని గుర్తించి పరిష్కారం అన్వేషించే అవగాహన కోసమే జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రపంచ జనాభా దినోత్సవం ఇందుకే ఐక్యరాజ్య సమితి ప్రారంభించింది. ఈ ప్రపంచ జనాభా దినోత్సవం ముఖ్యంగా కుటుంబ నియంత్రణ, జనాభా పెరగడం కారణంగా చోటు చేసుకుంటు న్నటువంటి ఆందోళనలు, వాటిని పరిష్కరించటం మొదలైన విషయాలను నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవ డంతోపాటు, మన భూమిని కాపాడుకోవలసిన అవసరాన్ని తెలియజేయడం కోసం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తుంది.

వర్సిటీ పిహెచ్‌డి ప్రవేశాలపై విచారణ జరపాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు :ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎడ్యుకేషన్ విభాగంలో పిహెచ్డి అక్రమ రిజిస్ట్రేషన్‌లు జరిపిన నన్నయ యూనివర్సిటీ అనుబంధ బీఈడీ కళాశాల ప్రిన్సిపల్‌కు స్కాలర్‌ను కేటాయించిన అంశంపై విచారణ జరపాలని ఏపీ బీఈడీ లెక్చరర్ల ఫోరం కన్వీనర్ జోసెఫ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నన్నయ యూనివర్సిటీ లోని బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఏఎన్యూలో యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా ఎలా స్కాలర్సును కేటాయిస్తారని ప్రశ్నించారు. నన్నయ్య యూనివర్సిటీలోని ఆచార్యునికి ఏఎన్యూ గైడ్ షిప్ ఇవ్వటానికి ఎలా దస్త్రం పెట్టారో విచారణ చేయాలని కోరారు. ఎడ్యుకేషన్ విభాగంలో జరుగు తున్న దోపిడీని అరికట్టాలని కోరారు. ఎడ్యుకేషన్ విభాగంలో పీహెచ్డీ అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసు కోవాలని జోసఫ్ డిమాండ్ చేశారు.



కలెక్టర్‌ను కలిసిన నరెడ్కో ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరుకు దగ్గరలో ఉన్న ఇసుక రీచ్‌లలో 50 శాతం ఇసుక ఇక్కడి బిల్డర్ల కోసం కేటాయించాలని నరెడ్కో ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని కోరారు. ఈమేరకు గురువారం నరెడ్కో ప్రతినిధులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు వివరించారు. 50 శాతం ఇసుక కేటాయిస్తే ఇక్కడ బిల్డర్లకు దళారుల సమస్య ఉండదని తెలిపారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారని ప్రతినిధులు తెలిపారు. అదే విధంగా మున్సిపాలిటీలో ఫైల్స్ అలస్యం అవుతున్నాయని తెలుపగా త్వరలోనే మీ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నరెడ్కో ప్రెసిడెంట్ పెరవలి నాగవంశీ, సెక్రెటరీ వి.శ్రీనాథ్, టి.అర్జున్‌సాయి, వై.దుర్గాప్రసాద్, ఎన్.శ్రీనివాస్ కుమార్, ఎం.శ్రీనివాస్‌బాబు, పి.సుధాకర్, వి.రాంబాబు, పి.వి.మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!



ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ